


కడప PRGI Reg.No: APTEL/26/A0309

# మనస్సాక్షి

తెలుగు దినపత్రిక

KADAPA MANASSAKSHI - Telugu Daily





సంపుటి: 1 | సంచిక: 157 ప్రాంతం: వైఎస్ఆర్ కడప తేదీ: 20 JUN, 2026 WWW.KADAPAMANASSAKSHI.COM ధర: రూ. 2/- పేజీ: 1


# అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు

**-2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలివిడత నిధులు జమ చేయనున్న ప్రభుత్వం**

**-అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్ల పంపిణీ**

**-46.85 లక్షల రైతు కుటుంబాలకు కలగనున్న లబ్ది**

**-చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల నుంచి శనివారం నిధులు విడుదల చ**




అమరావతి, జూన్ 19: అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద 2026–27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు కాగా, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న RoFR రైతు కుటుంబాలు ఉన్నాయి. రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా... కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేయనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఇలా... అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

## టెలిగ్రామ్ యాప్‌పై తాత్కాలిక నిషేధాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు!



న్యూఢిల్లీ: నీట్ (NEET) రీ-ఎగ్జామ్ నిర్వహణ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక కీలక నిర్ణయానికి ఢిల్లీ హైకోర్టు మద్దతు పలికింది. టెలిగ్రామ్ (Telegram) యాప్‌పై కేంద్రం విధించిన తాత్కాలిక నిషేధాన్ని కోర్టు సమర్థిస్తూ తీర్పునిచ్చింది. పరీక్షల పారదర్శకత, భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య పూర్తిగా చట్టబద్ధమైనదేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ తేజస్ కరియా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. సమాచార సాంకేతిక చట్టం (IT Act) లోని సెక్షన్ 69A కింద కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసిందని కోర్టు పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షలకు సంబంధించిన సున్నితమైన సమాచారం దుర్వినియోగం కాకుండా అడ్డుకోవడానికి ఇలాంటి కఠినమైన నిర్ణయాలు అవసరమని అభిప్రాయపడింది. ఈ కేసు విచారణలో ప్రశ్నపత్రాల లీకేజీ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. కొన్ని అక్రమ ముఠాలు పరీక్ష పత్రాలను దొంగతనంగా సేకరించి, వాటిని టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా అభ్యర్థులకు చేరవేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆధారాలతో సహా కోర్టుకు వివరించింది. విద్యార్థుల భవిష్యత్తును, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని చట్టవిరుద్ధంగా పరిగణించలేమని కోర్టు తేల్చిచెప్పింది. దేశంలో మిగతా సోషల్ మీడియా యాప్‌లు యథావిధిగా పనిచేస్తుండగా, తమ యాప్‌ను మాత్రమే టార్గెట్ చేయడం వివక్షేనని టెలిగ్రామ్ సంస్థ కోర్టులో వాదించింది. అయితే, టెలిగ్రామ్ వేదికగా జరుగుతున్న అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం దగ్గర బలమైన ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేస్తూ హైకోర్టు ఆ వాదనను తోసిపుచ్చింది. ఇది టెలిగ్రామ్ సంస్థకు గట్టి ఎదురుదెబ్బగా మారింది.

## బలమైన రాష్ట్రాలతోనే దేశాభివృద్ధి: మంత్రి నారా లోకేష్



కోల్‌కతా: బలమైన రాష్ట్రాల కలయికతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో 'ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్' (ICC) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్‌తో 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని ఆయన వెల్లడించారు. జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు, అలాగే మంగళగిరిలో 'జేమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్' నిర్మించనున్నట్లు లోకేష్ తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని, తాము కేవలం ఒక వాట్సాప్ మెసేజ్ దూరంలోనే అందుబాటులో ఉంటామని పారిశ్రామికవేత్తలకు ఆయన భరోసా ఇచ్చారు.

## ఘనంగా యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ కార్యక్రమం..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరియు విద్యా వనరుల పెంపుదలకు ప్రభుత్వం ఊతం ఇచ్చింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఘనమైన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మరియు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలిసి 'యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్' పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులందరితో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. క్రీడలను ప్రోత్సహించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణవ్యాప్తంగా క్రీడా సౌకర్యాల కోసం రూ. 50.73 కోట్లను కేటాయించారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణానికి రూ. 36.65 కోట్లు, అలాగే గచ్చిబౌలి మరియు ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా విభిన్న క్రీడా అకాడమీల స్థాపన కోసం రూ. 14.08 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ నిధులతో రంగారెడ్డి, సంగారెడ్డి, వనపర్తి, నారాయణపేట్, కామారెడ్డి, మరియు మెదక్ జిల్లాల్లో కొత్త స్టేడియాల నిర్మాణ పనులు మరియు క్రీడా ప్రాంగణాల ఆధునికీకరణ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు.

## యువతకు ఉపాధి, సామాజిక భద్రత కల్పనే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..!!

**-జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.**



వై ఎస్ ఆర్ కడప: జూన్ 19: దేశవ్యాప్తంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సామాజిక భద్రతను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (PMVBRY) పథకాన్ని తీసుకువచ్చిందని.. జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ సమక్షంలో ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (PMVBRY) జాతీయ స్థాయి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 200 ప్రధాన పారిశ్రామిక, ఉపాధి కేంద్రాల్లో సమాంతరంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సంబందిత సంస్థల యాజమాన్యాలు కొత్తగా నియమితులైన, అర్హులైన లబ్ధిదారులకు సుమారు రూ.2,400 కోట్ల ప్రయోజనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు. అందులో భాగంగా వై ఎస్ ఆర్ కడప ప్రాంతీయ కార్యాలయం పరిధిలో.. కలెక్టరేట్ సభాభవన్‌లో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, ఏపీఎఫ్ఓ రీజనల్ కమిషనర్ -1 సి. రవితేజ కుమార్ రెడ్డి, ఏపీఎఫ్ఓ రీజనల్ కమిషనర్-2 ఎస్. శ్రీకాంత్ రెడ్డిలు హాజరయ్యారు. ప్రధానమంత్రి గారి ప్రసంగాన్ని వర్చువల్ విధానంలో తిలకించిన అనంతరం.. PMVBRY పథకం ద్వారా జిల్లాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... దేశ అభివృద్ధి లో యువత కీలక శక్తిగా నిలుస్తుందని, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబనతో పాటు సామాజిక భద్రతను కూడా అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పానికి అనుగుణంగా ఈపథకం రూపు దిద్దుకుందనన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా,వారిని ఉపాధి వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా ఈపీఎఫ్,ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలను అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, జిల్లా అధికారులు, ఈపీఎఫ్‌వో, కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, యాజమాన్యాలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చిన్నారుల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత... సీతక్క.



హైదరాబాద్ : :చిన్నారుల ఆరోగ్యం, ఆనందం, సమగ్ర వికాసమే అసలైన అభివృద్ధికి పునాది అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో తొలి అంగన్వాడీ-కమ్-పాలన (డే కేర్) కేంద్రాన్ని చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని అరుంధతి నగర్‌లో ప్రారంభించిన ఆమె, చిన్నారుల సంరక్షణను ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అరుంధతి నగర్‌లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ-కమ్-పాలన కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించి చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలు ప్రదర్శించిన విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

# సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టరేట్ లో జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



విజయవాడ జూన్ 19:సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ కమిషనరేట్ లో శుక్రవారం ఉదయం జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంచాలకులు శ్రీ కె.ఎస్. విశ్వనాథన్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ 1987 జూన్ 2 న సమాచార పౌర సంబంధాల శాఖ లో చేరారు. గత 39 సంవత్సరాలుగా శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ కడప, చిత్తూరు, అనంతపురం, ఖమ్మం, ప్రకాశం, నెల్లూరు, విజయవాడ, కృష్ణ జిల్లాల్లో సేవలందించారు. ఆయా జిల్లాల్లో విధులు నిర్వహించిన సమయంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.

# 'అరణ్యారామం' భవన ప్రాంగణానికి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా భూమి పూజ

*** రూ. 24 కోట్లతో అటవీశాఖ పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం నిర్మాణం**
*** కామన్ ఫెసిలిటీ సెంటర్ గా సేవలు అందించనున్న అరణ్యారామం**
*** అరణ్యారామం నుంచి అటవీ శాఖ పరిశోధన, శిక్షణ కార్యకలాపాలు**



అమరావతి జూన్ 19:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం అరణ్యారామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో, బ్రహ్మానందపురం వద్ద సుమారు రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్ , కందుల దుర్గేష్ , అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలసి పవన్ కళ్యాణ్ నూతన భవన ప్రాంగణానికి భూమి పూజ చేశారు. ఈ అరణ్యారామం అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించి పరిశోధనలు, శిక్షణా కార్యక్రలాపాలతోపాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదిక నుంచి సమన్వయం చేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ గా సేవలు అందించనుంది. రాష్ట్ర అటవీ పరిశోధన, శిక్షణ కార్యక్రమాలకు అరణ్యారామం వేదిక కానుంది. H.A.N.U.M.A.N. కార్యకలాపాలకు కమాండ్ సెంటర్‌గా, ఆంధ్రప్రదేశ్ గ్రేట్ గ్రీన్ వాల్ కార్యక్రమానికి పర్యవేక్షణ కేంద్రంగా, పులుల సంరక్షణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, జీవావరణ పునరుద్ధరణ, వాతావరణ స్థిరత్వం, ఎకో-టూరిజం అభివృద్ధి, డిజిటల్ పర్యావరణ పరిపాలన తదితర విభాగాలకు సమన్వయ కేంద్రంగా సేవలు అందించనుంది. అధునాతన సాంకేతికత సాయంతో ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా అరణ్యారామంలో శాస్త్రీయ పరిశోధనలు జరపనున్నారు. క్షేత్ర స్థాయిలో అమలు చేసే కార్యకలాపాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే పరిపాలనా కేంద్రంగా నిలవనుంది. హనుమాన్ గ్యాలరీల పరిశీలన.... శంకుస్థాపన అనంతరం అరణ్యారామం భవన నమూనా, నిర్మిస్తున్న ప్రదేశానికి సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. మానవ, వన్యప్రాణి ఘర్షణలను నిలువరించేందుకు తీసుకువచ్చిన H.A.N.U.M.A.N ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్స్ వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఒక్క 2024 ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ 185 వన్యప్రాణి రక్షణ చర్యలు చేపట్టినట్టు అధికారులు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి తెలియజేశారు. మరో 36 మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అటవీ శాఖ పీసీసీఎఫ్ పి వి చలపతి రావు, రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య, బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ ప్రొ.కె శరత్ కుమార్, అటవీశాఖ ఐటీ సలహాదారు పి.నాగబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు రేవతి, రాహుల్ పాండే, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుళ్ జిందాల్, ఇతర అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక

**- యువ పారి శ్రామిక వేత్తలు, విద్యా సంస్థలకు మిట్స్ వర్సిటీ లో అవగాహన సదస్సు**
**- వైస్ ఛాన్సలర్ డాక్టర్. సి. యువరాజ్ వెల్లడి**



మదనపల్లె జూన్ 19: మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు మిట్స్ ఐ.పి.ఎఫ్.సి ఆర్ అండ్ డి సెల్ వారు జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యం లో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ కార్యక్రమం లో భాగంగా "సాంకేతిక ఆవిష్కరణల ద్వారా ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల బలోపేతం, మేధోసంపత్తి హక్కులు, టెక్నాలజీ బదిలీ వాణిజ్యీకరణ" అంశంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు, విద్యా సంస్థలకు మేధోసంపత్తి హక్కులపై అవగాహన కల్పించడం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైస్ ఛాన్సలర్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకలాంటివని, సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశోధన ఫలితాల వాణిజ్య కరణ ద్వారా వాటి అభివృద్ధి మరింత వేగవంతమవు తుందని తెలిపారు. అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కృష్ణకిశోర్ ప్రభుత్వ పథకాలు, రాయితీ లు, సబ్సిడీలు స్టార్టప్ లకు అందుబాటులో ఉన్న సహాయక కార్య క్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అన్నమయ్య జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను తెలియ జేశారు. అనంతరం ఎన్ఆర్‌డీసీ ప్రతినిధులు కోటేశ్వర రావు, శ్రీ సుధా, శాంతన్‌లు మేధోసంపత్తి హక్కుల ప్రాముఖ్య త, పేటెంట్లు, ట్రేడ్ మార్కులు, కాపీ రైట్లు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, లైసెన్సింగ్, వాణిజ్యీకరణ అవకాశాలపై వివరించారు. ఆహార, వ్యవసాయ, ఇంజినీ రింగ్, ఇంధన, ఆరోగ్య, ఎలక్ట్రానిక్స్, సముద్ర వ్యర్థాల నిర్వహణ రంగాల్లో అందుబాటులో ఉన్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను పరిశ్రమలు ఎలా వినియోగించుకోవచ్చో వివరించారు. ప్రత్యేక ఐపీ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ క్లినిక్ ద్వారా ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలకు పేటెంట్ దాఖలు, టెక్నాలజీ లైసెన్సింగ్, వాణిజ్యీకరణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ పి.శివయ్య, అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కృష్ణకిశోర్, ఎన్ఆర్‌డీసీ ప్రతి నిధులు కోటేశ్వర రావు, శ్రీ సుధా, శాంతన్ లు సుమారు 135 మంది ఎంఎస్ఎంఈ ప్రతి నిధులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఎఫ్‌పీఓ సభ్యులు, యువ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు జూలై 15 వరకు గడువు పొడిగింపు: హైకోర్టు



హైదరాబాద్, జూన్ 16: తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జి.ఓ. ఎంఎస్ నెం.252 మరియు దానికి సంబంధించిన సవరణలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల చెల్లుబాటును ప్రశ్నించిన ఫెడరేషన్, కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధించిన సౌకర్యాలను కొనసాగించాలని కోర్టును కోరింది. పిటిషనర్ల తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ వైఖరిని కోర్టుకు వివరించారు. ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని నిర్ణయించింది. దీంతో ప్రస్తుతం ఉన్న అన్ని అక్రిడిటేషన్ కార్డులు 2026 జూలై 15 వరకు చెల్లుబాటులో ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో తెలంగాణ వ్యాప్తంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడంతో పాటు, అక్రిడిటేషన్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సౌకర్యాలను కొనసాగించగలుగుతారు. వారి వృత్తిపరమైన బాధ్యతలకు ఆటంకం కలగకుండా ఈ ఉత్తర్వులు ఉపశమనం కల్పించాయి.ఇక తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ఒక ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలు చేశారు. అక్రిడిటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులు, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్యతో పాటు వాటి తిరస్కరణకు గల కారణాలను కోర్టు ముందు ఉంచాలని ఆయన కోరారు. ఈ దరఖాస్తును తదుపరి విచారణలో పరిశీలించనుంది.ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని పేర్కొంటూ, శాశ్వత పరిష్కారం కోసం తమ న్యాయపోరాటం కొనసాగుతుందని తెలిపారు.కోర్టు తదుపరి విచారణను 2026 జూలై 22కు వాయిదా వేసింది. అప్పటి వరకు జర్నలిస్టులు ఎలాంటి అనిశ్చితి లేకుండా తమ విధులను నిర్వర్తించనున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రిడిటేషన్ విధానాలు, వాటి అమలుపై ఉన్న ఆందోళనలను కూడా ఇది మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది.

# టీడీపీ నేత జానకి రామ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మాధవి



కడప జూన్ 19 : అలంఖనపల్లికి చెందిన టీడీపీ నాయకులు జానకి రామ్ కి ఇటీవల బైపాస్ సర్జరీ జరిగిన విషయం తెలిసి శుక్రవారం ప్రభుత్వ విప్,కడప శాసనసభ్యురాలు రెడ్డెప్పగారి మాధవి,జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి అలంఖనపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. జానకి రామ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు సూచించిన విశ్రాంతి,మందుల వాడకం గురించి కుటుంబ సభ్యులను అడిగారు. వారు త్వరగా,సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగా డే నిర్వహణపై సీఎం చంద్రబాబుతో బాబా రామ్‌దేవ్ చర్చలు



తాడేపల్లి జూన్ 19 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం క్యాంప్ కార్యాలయంలో యోగా గురువు బాబా రామ్‌దేవ్,పతంజలి అధినేత ఆచార్య బాలకృష్ణన్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. యోగా డేలో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన బాబా రామ్‌దేవ్,ఆచార్య బాలకృష్ణన్ సీఎం ఆహ్వానం మేరకు వారి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా వారితో యోగా డే కార్యక్రమం నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో యోగాను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. పతంజలి సంస్థ సహకారం తీసుకుంటామని తెలిపారు.

# ఎస్సీ నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ – అవగాహన సదస్సు నిర్వహణ

మదనపల్లి , జూన్ 19: ప్రధానమంత్రి అనుసూచి జాతి అభ్యుదయ యోజన (PM-AJAY) పథకం కింద షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం పీలేరు మార్గదర్శి డిగ్రీ కళాశాల, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఎస్సీ యువతి, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా ఉపాధి అధికారి, ఎన్ఏసీ డైరెక్టర్, స్కిల్ డెవలప్మెంట్ శాఖ అధికారులు పాల్గొని నైపుణ్యాభివృద్ధి శిక్షణల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, ఉపాధి, స్వయం ఉపాధి పథకాలపై యువతకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు డా. జి. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## పెద్ద దస్తగిరి హత్య కేసు: షరతులతో కూడిన బెయిల్‌పై నిత్యానంద రెడ్డి



కడప జూన్ 18 : పెద్ద దస్తగిరి హత్య కేసులో షరతులతో కూడిన బెయిల్ మంజూరైన నేపథ్యంలో మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి శుక్రవారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద దస్తగిరి హత్య కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. చనిపోయిన పెద్ద దస్తగిరి తనకు మంచి మిత్రుడని,ఆయనతో ఎలాంటి మనస్పర్థలు లేవని తెలిపారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఆరోపించారు. 36 రోజులుగా కస్టడీలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు క్రిమినల్ నేపథ్యం లేదని,నేరస్థులతో ఎటువంటి సంబంధాలు లేవని చెప్పారు. హత్య చేసిన వారికి వాహనం,డబ్బులు ఇచ్చినట్లు వస్తున్న ఆరోపణలను ఖండించారు. పోలీసులు తనను అరెస్ట్ చేయలేదని,తానే స్వచ్ఛందంగా లొంగిపోయానని వెల్లడించారు. మాజీ సీఎం జగన్ పై అభిమానంతోనే పార్టీ కోసం పనిచేశానని తెలిపారు. "హత్యతో మనకు సంబంధం లేదు,భయపడవద్దు" అని ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి,సతీష్ రెడ్డి,అంజాద్ భాష,రవీంద్రనాథ్ రెడ్డి తనకు ధైర్యం చెప్పారని అన్నారు. తనను ఎవరూ భయపెట్టలేరని,న్యాయపరంగా పోరాడతానని స్పష్టం చేశారు. షరతులతో కూడిన బెయిల్ పై ఉన్నందున పూర్తి వివరాలు చెప్పలేకపోతున్నానని,న్యాయస్థానంలో చట్టపరంగా పోరాడుతానని తెలిపారు.

## ప్రకృతి ఒడిలో కడప క్రికెట్ స్టేడియం




కడప, జూన్ 19: చుట్టూ ఎత్తయిన కొండలు, పచ్చని చెట్లతో ధర్మశాల, న్యూజిలాండ్ మైదానాలను తలపిస్తున్న కడప క్రికెట్ స్టేడియం అందాలు దేశవ్యాప్తంగా నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. కడప నగరానికి 10 కిలోమీటర్ల దూరంలోని పుట్లంపల్లెలో ఉంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇటీవలే ఆధునికీకరించి, ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (APL) మ్యాచ్ల కోసం జూన్ 17న ఘనంగా ప్రారంభించింది. రాత్రి వేళల్లో ఈ స్టేడియం లుక్ మైండ్ బ్లోయింగ్ ఉందంటూ క్రికెట్ ప్రియులు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో దీని కెపాసిటీని పెంచితే అంతర్జాతీయ వన్డేలు, టెస్టు మ్యాచ్లకు కూడా ఇది కేరాఫ్ అడ్రస్ గా మారుతుందని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నూరు సీహెచ్‌సీకి ఆధునిక ఫిజియోథెరపీ పరికరాలు



చెన్నూరు, జూన్ 19: కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)కి సుమారు రూ.1.20 లక్షల విలువైన ఆధునిక ఫిజియోథెరపీ పరికరాలను అందజేశారు. శుక్రవారం స్థానిక టీడీపీ నాయకులు ఈ పరికరాలను ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ, కొత్త పరికరాలతో కీళ్ల నొప్పులు, పక్షవాతం, నరాల సంబంధిత సమస్యలు మరియు ప్రమాదాల అనంతరం పునరావాస చికిత్స పొందే రోగులకు మెరుగైన సేవలు అందించగలమన్నారు. హెచ్‌డీఎస్ సమావేశంలో ఫిజియోథెరపీ విభాగంలో పరికరాల కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి స్వంత నిధులతో పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నారని వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తేజేశ్వర్ నాయుడు జన్మదిన వేడుకలు



సిద్ధవటం: సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ నగేష్ నాయుడు తమ్ముడు నాగేంద్ర,లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు తేజేశ్వర్ నాయుడు రెండవ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ కేక్ కట్ చేసి చాక్లెట్లు పంచడం జరిగిందన్నారు తేజేశ్వర్ నాయుడు ను ఆశీర్వదించిన సీనియర్ జర్నలిస్ట్ నగేష్ నాయుడు కుటుంబ సభ్యులు గ్రామంలోని బంధువులు స్నేహితులు పిల్లలు పెద్దలు పెద ఎత్తున పాల్గొని తేజేశ్వర్ నాయుడు ని ఆశీర్వదించడం జరిగిందని నగేష్ నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ బ్యానర్లు తొలగింపు దుర్మార్గపు చర్య

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం**

**- జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడి**



మదనపల్లె: కాంగ్రెస్ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని బెంగళూరు బస్టాండు,ఇందిరమ్మ కూడలిలో ఏర్పాటు చేసిన బ్యానర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం నీతిమాలిన చర్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని తన ఆధ్వర్యంలో ఉద్దేశ్యపూర్వకంగా తొలగించారని,ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎంతగానో ఆదరిస్తారని ఆయన తెలిపారు.ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాటం చేస్తోందని గుర్తుచేశారు.ముఖ్యంగా పార్లమెంటులో రాహుల్ గాంధీ ఒంటరి చేస్తున్నారనన్నారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులను శిక్షించాలని జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని

## ఘనంగా జరిగిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కడప, జూన్ 19: ప్రియతమ యువనేత, జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత రిమ్స్ లో గల అల్ షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలో ఉన్న వారికి ఉదయం టిఫిన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ, యువతకు ఆశాకిరణంగా నిలిచిన రాహుల్ గాంధీ దేశ ప్రగతికి యువశక్తే ప్రధాన బలమని ఎల్లప్పుడూ నమ్ముతారని తెలిపారు. యువత తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుని, ప్రలోభాలకు లోనుకాకుండా దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలి నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ఈ అంశంపై విద్యార్థులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. అలాగే కడపలో యువత పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కడప నగర ఉపాధ్యక్షులు అంజన్ కుమార్, సౌదాగర్ సాదిక్, ఫజారుల్లా, డివిజన్ ఇన్‌చార్జులు కరీముల్లా, సిద్దిక్, మహబూబాషా, షేక్ సాదిక్, గఫార్, హమీదా ఖానం, సర్దార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రొద్దుటూరు నేతలకు న్యాయం చేయాలి: మంత్రి సవితకు వినతి



తాడేపల్లి జూన్ 19 : కడప జిల్లా ఇంచార్జి మంత్రి సవిత ని శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నాయకులు,కార్యకర్తలకు న్యాయం చేయాలని,వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు.

## స్కూల్ బస్ డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన



పులివెందుల జూన్ 19 : జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు,పులివెందుల డీఎస్పీ మురళీ సూచనలతో ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు శుక్రవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలపై డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.

## ఆర్డీవో కార్యాలయంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం..

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.**



రాయచోటి, జూన్ 19: రాయచోటి ఆర్డీవో ఆఫీస్ లో వరుసగా రెండవ శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఆర్డీవో శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్ లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వేగవంతంగా, శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయికి మరింత చేరువ కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా పనిచేయాలని, "ఒక నియోజకవర్గం – ఒక మండలం – నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నదని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.ప్రతి జిల్లా స్థాయి అధికారి ఒక నియోజకవర్గాన్ని, ప్రత్యేక అధికారి ఒకమండలాన్ని, మండల స్థాయి అధికారి ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని పర్యటించాలని సూచించారు.మొదటి సందర్శనలో సమస్యలను గుర్తించడం, రెండో సందర్శనలో పరిష్కార మార్గాలను ఖరారు చేయడం, మూడో సందర్శనలో అమలు చర్యలు చేపట్టడం, నాలుగో సందర్శన నాటికి సమస్యల పరిష్కారాన్ని పూర్తి చేయాలన్నారు. నిరంతర పర్యటనల ద్వారా ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు అధికారులకు ప్రత్యక్షంగా అవగాహన అవుతాయని తెలిపారు. అధికారాల వికేంద్రీకరణలో భాగంగా తహసీల్దార్లు, ఆర్డీఓలకు ప్రభుత్వం అప్పగించిన అధికారాలపై ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో అవగాహన లేదని తహసీల్దార్ లేదా ఆర్డీఓ స్థాయిలో పరిష్కరించగల అనేక దరఖాస్తులు అనవసరంగా జిల్లా స్థాయికి వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించగల అంశాలు, ఆర్డీఓ స్థాయిలో పరిష్కరించగల అంశాల జాబితాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఈ రెండు స్థాయిల్లో పరిష్కారం కాని అంశాలనే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని చెప్పారు.ప్రభుత్వ భూములు సంబంధం లేని అనేక భూ వివాదాలు, రికార్డు సవరణలు, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన కేసులు అనవసరంగా జిల్లా స్థాయికి వస్తున్నాయని, ఇటువంటి కేసులను సంబంధిత అధికారులే తుది స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో ముఖ్యంగా 22-ఏ భూములు, అసైన్డ్ భూములు, ఒకరి అధీనంలో భూమి ఉండి మరొకరి పేరుపై పట్టా ఉండడం వంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ముందస్తు ప్రణాళికతో పనిచేసి ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న ట్రాఫిక్ సమస్యలు, చిన్నపాటి డ్రైనేజీ సమస్యలు, రహదారి భద్రతా అంశాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు అవసరం, నీటి పారుదల సమస్యలు, కరెంటు, తాగునీరు, తదితర ప్రజా అవసరాలపై ప్రతిపాదనలు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ యామిని,పంచాయతీరాజ్,వ్యవసాయ, విద్య, వైద్య, నీటిపారుదల, తదితర వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయండి.




రైల్వే కోడూరు: కోడూరు నియోజకవర్గంలో జూన్ 28వ తేదీన 13వ ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభ జరుగుతుంది. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలుగా ఉన్నటువంటి ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్, త్రివేణి మంగంపేట ప్రైవేట్ మైనింగ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభల విజయవంతం కొరకు కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 న మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని . స్వాతంత్రంకు పూర్వమే ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టాలను హక్కులను ఏఐటియూసి పోరాడి సాధించింది. స్వాతంత్ర సంగ్రామంలో సంపూర్ణ స్వాతంత్రంపై నినదించి కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి స్వాతంత్ర సాధనయే ధ్యేయంగా పోరాటాలు చేసిన దేశభక్తి గల కార్మిక సంఘం ఏఐటియుసి. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేస్తున్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, 8 గంటల పని విధానం రద్దు అయ్యే విధంగా, ఎలాంటి కార్మిక చట్టాలను కార్మికులకు లేకుండా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. వీటి అన్నిటి పైన ఏఐటియుసి పోరాటం చేస్తున్నది. రైల్వే కోడూరు నియోజకవర్గ మహాసభలో ఏపీఎండిసి అభివృద్ధి కొరకు ఇళ్లు భూములు ఇచ్చిన నిర్వాసిత కుటుంబంలో ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని చనిపోయిన ఔట్సోర్సింగ్ కార్మిక కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని, కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని త్రివేణి సంస్థలో పనిచేయు కార్మికులందరికీ ESI వర్తింపజేయాలని తీర్మానం ప్రవేశపెడుతున్నది. మహాసభ నిర్వహణ ద్వారా కార్మిక హక్కుల రక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు కార్మిక వర్గాన్ని ఏఐటీయూసీ తర్ఫీదు చేస్తుందని, 13వ ఏఐటీయూసీ మహాసభ ముఖ్య ఉద్దేశం కార్మిక రంగంలోని సమస్యలను ఎత్తిచూపడానికి మరియు కార్మిక హక్కులను రక్షించడానికి ఉద్దేశించబడినది. త్రివేణి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొర్లకుంట వెంకటరమణ మాట్లాడుతూ ఏఐటియూసి అనుబంధ సంఘాలు మరియు ఆ సంఘంలోని సభ్యులు బాధ్యతగా మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఇందులో దినేష్, హరి, మణికంఠ,భాను ప్రకాష్, సురేశ్ బాబు, నరసింహచారి, రసూల్, సుబ్రహ్మణ్యం, మధు,, నరసయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాజంపేటలో ఆకాశం నుంచే పోలీసుల నిఘా..!



రాజంపేట : రాజంపేట భద్రతకు సాంకేతిక రెక్కలు... పోలీసుల నిఘాలో ఇక డ్రోన్ కెమెరా! రాజంపేట పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో డ్రోన్ కెమెరాను ఎడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఆవిష్కరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో కావటూరు ఆదినారాయణ కుమారుడు లోకేష్ పోలీసు శాఖకు డ్రోన్ కెమెరాను అందజేశారు. పోలీసు అధికారులు సూచించిన మేరకు ఈ డ్రోన్ ద్వారా పట్టణంలోని కీలక ప్రాంతాలపై నిరంతర నిఘా సాధ్యమవుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. "ప్రజల రక్షణే మా లక్ష్యం.. సాంకేతికతతో భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం" అని పోలీసు అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాను అందించిన లోకేష్ కుటుంబ సభ్యులకు ఎడిషనల్ ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందించారు. ఇక రాజంపేటలో భద్రతకు కొత్త భరోసా...

## జిల్లా వ్యాప్తంగా పోలీసులచే ముమ్మర వాహన తనిఖీలు

### - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం



మదనపల్లె : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.జిల్లాలోని అన్ని ముఖ్యమైన కూడళ్లు,ముఖ్య రహదారులు,అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని,నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడంతోపాటు వాహనాలకు సంబంధించిన అన్నిరకాల ఒరిజినల్ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడినా,మద్యం సేవించి వాహనాలు నడిపినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రణాళిక తో చదువుదాం - మంచి ఫలితాలను సాధిద్దాం.



సిద్ధవటం : సిద్ధవటం మండల విద్యాశాఖ అధికారిని - 1 అయిన శ్రీమతి ఎస్. నాగరత్నమ్మ మాధవరం -1 గ్రామ పంచాయతీనందు పార్వతీపురం గ్రామంలోని ఎస్వీ బీవీడీ సభ ఎలిమెంటరీ అండ్ హై స్కూల్ లో చాలా గొప్ప గా , గణపతి ,మరియు సరస్వతి దేవతా మూర్తులను పుష్పాలు,తులసి, మామిడి, మారేడు పత్రం లతో పూజచేసి , కొత్తగా పాఠశాల లో చేరిన 6 వతరగతి విద్యార్థులతో భగవద్గీత శ్లోకాలను చెప్పించి , బోధనా తరగతులను ప్రారంభించి, విద్యార్థినీ , విద్యార్థుల ను ఆశీర్వదించారు, ఈ సందర్భం గా పాటశాల కరస్పాండెంట్ & హెడ్మాస్టర్ శ్రీ.ఎం. డి.మధుసూదన, 2025-26 సంవత్సరం ,10 వతరగతి పబ్లిక్ పరీక్షలలో శ్రీమతి నాగ రత్నమ్మ గారికి, మన పాటశాలను దత్తత ఇచ్చారు , అందుకు అనుగుణంగా మేడం గారి సలహాలు సూచనలను, మా పాటశాల విద్యార్థులు పాటించడం వలనే, సిద్ధవటం మండల స్థాయి ప్రభుత్వ పాటశాల లో అగ్రస్థానాన్ని సాధించామని తెలుపుచూ ఎం ఈ ఓ నాగరత్నమ్మ గారికి పాటశాల యాజమాన్యం,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్యకర్తల కు కొండంత అండగా : మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు: వైసీపీ కార్యకర్తలకు కష్టాలలో అండగా నిలబడిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. కోడూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనం ట్రాక్టర్, టీడీపీ కార్యకర్తల దాడిలో ధ్వంసం కావడంతో వాటి మరమ్మత్తుల కోసమై గత రెండు రోజుల క్రితం కోడూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఓబులవారిపల్లి మండలం వైకోటకు చెందిన వైఎస్ఆర్సిపి సినియర్ కార్యకర్త రాంబాబు అంగవైకల్యంతో బాధపడుతూ తిరగడానికి, ఎక్కడికైనా, ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని మాజీ ఎమ్మెల్యే కు తెలుపగా వెంటనే స్పందించి వారికీ హోండా యాక్టివా (స్కూటీని) బహుకరించారు కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సూరి, ఎంపీటీసీ గని (రాజా ) బండారు మల్లికార్జున, రాజారావు, వంశి, తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల కు కొండంత అండగా : మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు: వైసీపీ కార్యకర్తలకు కష్టాలలో అండగా నిలబడిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. కోడూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనం ట్రాక్టర్, టీడీపీ కార్యకర్తల దాడిలో ధ్వంసం కావడంతో వాటి మరమ్మత్తుల కోసమై గత రెండు రోజుల క్రితం కోడూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఓబులవారిపల్లి మండలం వైకోటకు చెందిన వైఎస్ఆర్సిపి సినియర్ కార్యకర్త రాంబాబు అంగవైకల్యంతో బాధపడుతూ తిరగడానికి, ఎక్కడికైనా, ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని మాజీ ఎమ్మెల్యే కు తెలుపగా వెంటనే స్పందించి వారికీ హోండా యాక్టివా (స్కూటీని) బహుకరించారు కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సూరి, ఎంపీటీసీ గని (రాజా ) బండారు మల్లికార్జున, రాజారావు, వంశి, తదితరులు పాల్గొన్నారు

## మదనపల్లెలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయం

### - సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు
### - ఎన్టీఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మరియు కోశాధికారిలు స్పష్టం



మదనపల్లె : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం లేదనే లోటు నేటితో తీరిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లె పట్టణం నిమ్మనపల్లి సర్కిల్ నందు శ్రీ నందమూరి తారక రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.శ్రీ నందమూరి తారక రామారావు ట్రస్ట్ చైర్మనుగా నాదెళ్ల రమేష్,వైస్ చైర్మనుగా ఆర్జె వెంకటేష్,కోశాధికారిగా గంగారపు నవీన్ చౌదరిలు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పండుగ వాతావరణంలో రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ నిమ్మనపల్లి కూడలిలో నిలువెత్తు ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తనవంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేయడం జరిగిందని గుర్తు చేశారు.ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ట్రస్టును ఏర్పాటు చేసి అందులో చైర్మన్ గా నాదెళ్ల రమేష్,కోశాధికారిగా నవీన్ చౌదరిలు పర్యవేక్షించారన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి సర్కిల్లో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం ఉండటం మదనపల్లెకే గర్వకారణమన్నారు.నిమ్మనపల్లి సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం అప్పట్లో మున్సిపాలిటిలో ప్రతిపక్ష వైయస్సార్సీపి పాలకవర్గం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతో,విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారన్నారు.ఇందుకు సహకరించిన అప్పటి కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా కౌన్సిల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆమోదం చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ కోశాధికారి నవీన్ కుమార్ చౌదరి మాట్లాడుతూ నిమ్మనపల్లి కూడలిలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడానికి సహక రించిన ప్రతి ఒక్కరికి,ప్రారంభోత్స వానికి హాజరైన ఎన్టీఆర్ అభిమానులు,టిడిపి నాయకులకు,కార్యకర్తలకు,ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.అనంతరం నిమ్మనపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ బస్సు షెల్టరును ఎమ్మెల్యే షాజహాన్ బాషా పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.

## వైఎస్సార్సీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి



పీలేరు : పీలేరు మండలంలోని కాకులారం పల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీ గుండ్లూరి అమర్నాథ్ రెడ్డి సోదరుడు రమేష్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సురేష్ రెడ్డి తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే సురేష్ రెడ్డి తల్లి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు.కష్టసమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, నాయకులు భవనం వెంకటరమణారెడ్డి, మోహన్ రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, గుండూరి అమర్నాథ్ రెడ్డి, చక్రీధర్, భువనేశ్వర్ రెడ్డి, షాకీర్, కాలనీ చిన్న మునీర్ తదితరులు పాల్గొన్నారు.